### వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకే

# పొలం పిలుస్తోంది

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- 'పొలం పిలుస్తోంది' పోస్టర్ల ఆవిష్కరణ



**మైలవరం, సెప్టెంబర్ 23(నవభూమి):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, అన్నదాతలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు 'పొలం పిలుస్తోంది..' పేరుతో కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని శాసనసభ్యుని కార్యాలయంలో 'పొలం పిలుస్తోంది' పోస్టర్లను ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం ఆవిష్కరించారు. ముందుగా వ్యవసాయ శాఖాధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్య, ఉద్యాన, పశు సంవర్ధకశాఖ, సేంద్రియ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వెల్లడించారు. వీరంతా రైతుల కష్టాలు తెలుసుకుని, వారికి సేవలు అందిస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పకడ్బందీగా ఈ కార్యక్రమం అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ అధికారి రైతు వద్దకు వెళ్లి పంట పరిశీలనతోపాటు లోపాలను గుర్తిస్తారన్నారు. అధికారులు రైతుల నుంచి సేకరించిన వివరాలు ఉన్నతాధికారులకు నివేదిస్తారు. వీటిని శాస్త్రవేత్తల బృందం పరిశీలించి రైతులకు అవసరమైన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. సాగులో పెట్టుబడి వ్యయం తగ్గించి, ఆదాయం పెంచడమే ధ్యేయంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దీనిలో భాగంగా నిధుల కేటాయింపు, ఆధునిక సాగు పద్ధతులపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పంట దిగుబడి తగ్గటానికి కారణాలను విశ్లేషించడం, సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి, భూసారం పెంచేలా చర్యలు చేపడతారన్నారు. భూసార కార్డుల పంపిణీ, బిందు సేద్యం గురించి వివరిస్తారన్నారు. కౌలు రైతులకు గుర్తింపుకార్డుల మంజూరు, సంఘాల ఏర్పాటు ద్వారా రుణాల మంజూరు, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడంపై అవగాహన కల్పిస్తారన్నారు. వ్యవసాయ రంగానికి అనుసంధానంగా ఉన్న 14 శాఖల సేవలను వినియోగించుకునేలా చర్యలను తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి రైతులకు విశేషంగా సేవలు అందించాలని అన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), , బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డు సంఘటన విచారకరం






నవభూమి
జిల్లా అనుబంధం
24 సెప్టెంబర్,2024 మంగళవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in


### రాష్ట్రంలో చంద్రన్న

# చల్లని పాలన...

- ఒకవైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి
- మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి



**కోసిగి. సెప్టెంబర్24 (నవభూమి)** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రన్న ఒక వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి ని రెండు కళ్లలాగా భావిస్తూ ఐదున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చలన్న దృఢ సంకల్పంతో అణగారిన కులాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రంలో తన చల్లని పాలన అధిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం నాడు కోసిగి మండలం లోని దుద్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షత న ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమముకు ముఖ్య అతిథిగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి మండలం దిద్ది గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి మాజీ డీసీసీ నీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి కన్వీనర్ జ్ఞానేష్ తహసీల్దార్ నిత్యనంద రాజు ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ ఏపిఓ చంద్రశేఖర్ , వ్యవసాయ అధికారి రాజు బిజెపి మండల అధ్యక్షులు రాముడు, నాడిగినేని అయ్యన్న గారు పాల్గొని ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో చేసిన మంచి పనులు ప్రజలకు తెలియజేశారు. అనంతరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ చల్లని చంద్రుడు ముఖ్యమంత్రి గా ప్రమాస్వీకారం చేసినప్పుడు నుండి రాష్ట్రంలో వర్షాలతో ప్రతి గ్రామం సశ్యామలంగా మారిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బాధ పడిన ప్రతి కార్యకర్త ముఖం లో చిరునవ్వును చూడటం కోసం ఎంత దూరమైన వెళతానని రాఘవేంద్ర రెడ్డి భరోసా ఇస్తూ గత వైసీపీ ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది మరియు దిద్ది ఆంజనేయ్యు, మహాదేవ కోసిగి మాజీ సర్పంచ్ వక్రని వెంకటేష్ అరివిలి వీరేష్ గారు,నాడిగానేని తాయన్న బిజెపి ఈరమ్మ పోతుల వీరారెడ్డి, మాలపల్లి లక్ష్మన్న మరియు దిద్ది గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






2

## ముగిసిన విశ్వకర్మ జయంతి వేడుకలు



**మాడుగుల సెప్టెంబర్ 24 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో విశ్వ కర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ నెల 18 వ తేదీన మొదలైన ఈ వేడుకలు 22 ఆదివారం సాయంత్రం ముగిశాయి.ఈ విశ్వ కర్మ జయంతి వేడుకలు మాడుగుల లో జగ్గన్న చావిడి లో గల బ్రహ్మం గారి ఆలయం లో ప్రారంభమయ్యాయి.ఈ విశ్వ కర్మ జయంతి వేడుకలు గ్రామం లోని మోద కామాక్షి స్వర్ణ కార సంఘం మరియు విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో జరిగాయి.5 రోజులు పాటు జరిగిన ఈ వేడుకల్లో ప్రతి రోజు ప్రత్యేక పూజలు భజనలు పారాయణం వంటి కార్యక్రమాలను నిర్వహించేవారు.ఆదివారం సాయంత్రం స్వామి వారిని గ్రామ పుర వీధుల్లో భక్తులు ధర్శించుకునేలా ఈ వేడుకలు నిర్వహించారు.అదే రోజు రాత్రి నామ సంకీర్తన తో ఈ వేడుకలు ముగించారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## రఘురామకృష్ణంరాజు ఇంటిని ముట్టడిస్తాం

**అమలాపురం టౌన్ (నవభూమి)** ఉండి నియోజకవర్గం శాసనసభ్యుడు ఏలూరు పాడు గ్రామం లో దళితులు ఏర్పాటు చేసుకున్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ చిత్రపటాన్ని దౌర్జన్యం గా తొలగించిన రఘురామకృష్ణం రాజు పై %ంఎ ర్% అట్రోసిటీ కేసు నమోదు చేయాలని బొంతు రమణ ఆధ్వర్యంలో డాక్టర్ బి అర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు, బొంతు రమణ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం కేసు నమోదు చేయకపోతే రఘురామకృష్ణం రాజు ఇంటిని ముట్టడిస్తామని ప్రభుత్వం ను హెచ్చరించారు.కలెక్టరేట్ వద్ద రఘురామ కృష్ణం రాజు దిష్టి బొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించిన దళిత నాయకులు ను పోలీస్ లు అడ్డుకుని దిష్టి బొమ్మ ను విచ్చిన్నం చేయడాన్ని తీవ్రం గా ఖండించారు రఘురామ కృష్ణం రాజు చిత్ర పటాలను దగ్ధం చేసిన ఆందోళన కారులు అనంతరం డిమాండ్లు కూడిన వినతి పత్రం ను డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు కు అందజేశారు అనంతరం సూపడెండెంట్ అఫ్ పోలీస్ బి.కృష్ణారావు కు పిర్యాదు చేశారు దళిత సంఘాల నాయకులు ,గిడ్ల వెంకటేశ్వర రావు, కుంచె బాబులు, కారేం వెంకటేశ్వర రావు, కొంకి రాజామణి, నక్క సంపత్, మచ్చా నాగయ్య, ,వెన్నపు దొరబాబు, మోకా శ్రీను,మెండి డేవిడ్ అంబేద్కర్, సాపే రమేష్, దేవరపల్లి రాంబాబు,వాకపల్లి హరీష్,పెయ్యల ప్రతాప్,నాగవరపు అన్నవరం,రేవు జగదీష్,పేయ్యల రమణ,నల్లా విజయ్, నేల ప్రశాంత్, నందిక ప్రసాద్, చిత్రపు జయ రాజ్, తదితరులు పాల్గున్నారు






# స్వచ్ఛత మన జీవన విధానం కావాలి

- మైలవరంలో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు
- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం, సెప్టెంబర్ 23(నవభూమి):** స్వచ్ఛత మన జీవన విధానం కావాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ప్రజలకు పిలుపునిచ్చారు. తద్వారా మన ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్నారు.మైలవరం పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో 'స్వచ్ఛతా హీ సేవ 2024 (%ూఝఎహ్ట్రష్ట్రఝ ఎఱ ూవఝ% 2024)లో భాగంగా సోమవారం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రారంభించారు. అక్కడ అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించి, రోగులకు మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత, బాపూజీ మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2వరకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మైలవరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతను, వ్యక్తిగత శుభ్రతను పాటించాలన్నారు.స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువతీ యువకులు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్స్, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార సంస్థలు భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) , ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు సంఘటన విచారకరం

- మాడుగులలో సమావేశమైన అఖిలపక్షాలు హిందూ బంధువులు
- నిందితులు ఎంతటి వారైనా కఠిన చర్యలు చేపట్టాలి
- దెబ్బతిన్న హిందువుల మనోభావాలు

**మాడుగుల సెప్టెంబర్ 24 నవభూమి** ప్రపంచవ్యాప్తంగా హిందూ బంధువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతినే విధంగా తిరుపతి లడ్డు కల్తీమయం చేయడం పట్ల హిందూ బంధువులు అఖిలపక్ష పార్టీలు ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గత పాలకులు ఇలాంటి సంఘటనలకు పాల్పడడం హిందూ సంస్కృతిని, తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి అప ఖ్యాతి తెచ్చేందుకే పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం సాయంత్రం మాడుగుల దేవి



ఆడిటోరియంలో హిందూ బంధువులు అఖిలపక్ష పార్టీలు ముఖ్య ప్రతినిధులు సమావేశమై తిరుపతి సంఘటనను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఏనాడో అదృష్టం చేసుకుందని, సాక్షాత్తు కలియు దైవం వెంకటేశ్వరుడు కొలువున్న ప్రదేశంలో మనం ఉండడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేయడంలో అర్ధం లేదన్నారు. ఈ విధంగా ఎందుకు జరిగింది దీని వెనుక ఉన్న కారణాలేంటి ఎలాంటి వారు వెనుక ఉన్నారు అటువంటి విషయాలపై ప్రభుత్వం తగు దర్యాప్తు జరిపించాలని కోరారు. దోషులు ఎంతటి వారినైనా సరే కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఏ దేవాలయంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులకు పాలక వర్గాల కు కనువిప్పు కలిగే విధంగా శిక్షలు తీవ్ర తరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కూటమి పక్షాల నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు దంగేటి సూర్యారావు, మండల వాసు, కొట్టేడు రమేష్, జనసేన నాయకులు రోబ్బా మహేష్, తెలుగుదేశం నాయకులు పుప్పాల రమేష్, ఎస్వి కొండలరావు, వడ్డాది బాబు, హిందూ బంధువులు జాగాని ఈశ్వరరావు, సర్ని గంగాధర్ రావు , ఎ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో జన ప్రభంజనం మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు







**అమలాపురం రూరల్ (నవభూమి)** అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, భట్నవిల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం జరిగిన సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మాట్లాడుతూ వందరోజు పాలన ప్రజల నుంచి ఎంతో స్పందన వచ్చిందని, అంతేకాకుండా బట్నవిల్లు, అన్ని వసతులు ఏర్పాటు చేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి చేర్చి చూపిస్తానని కొనియాడారు ఈసభకు హాజరైన అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో , మండల అధ్యక్షులు మల్లుల పోలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మండలిక సుబ్రహ్మణ్య శర్మ దత్తుడు గ్రామకమిటి ప్రధాన కార్యదర్శి నామాడి తారక్, రాజులపూడి భీముడు, దెంతులూరి వాసురాజు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, కటికిదల పండు, కట్రు శ్రీనుబాబు, పెంటా సుబ్రహ్మణ్యయం, దునబోయిన ప్రసాద్ పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 23(నవభూమి):** వత్సవాయి మండలం/గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆరుద్ర యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి ఆరుద్ర నాగేశ్వరరావు టీ షర్టు పంపిణీ చేశారు .సుమారు 25 మంది పిల్లలకు (సుమారు 10వేలు విలువగల) టీ షర్టులు పంపిణీ చేయడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకాఎన్నో చేసుకుంటూ పోతూ, ఆపదలో ఉన్న నిరుపేద వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు.



### తెలుగుదేశం ప్రభుత్వమే వెలిగొండ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తుంది..

# మంత్రి గొట్టిపాటి రవికుమార్

- అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం
- తొలి క్యాబినెట్ లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం, ఇది రైతన్నల ప్రభుత్వం
- సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం, ఇది ప్రజా ప్రభుత్వం
- ఓల్టేజ్ సమస్యకు చెక్‌పెట్టేలా సబ్ స్టేషన్ల నిర్మాణాలు










**కనిగిరి, సెప్టెంబర్ 23 ( నవభూమి )** వెలుగొండ ప్రాజెక్ట్ ను తెలుగుదేశం పార్టీ హయాంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ ప్రాంత సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరి నియోజకవర్గంలో పర్యటించారు. స్థానిక చాకిరాల గ్రామ పంచాయతీలో 3 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. తొలి క్యాబినెట్ లోనే చర్చించి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేసి రైతుల భూమికి భద్రత, భరోసా కల్పించినట్లు మంత్రి తెలిపారు. అలాగే పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రంలో 175 అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగంపై ముఖ్యంగా బోర్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆర్డిఎస్ స్కీమ్ కింద రూ. 70 కోట్లతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక రైతాంగం కొత్త సబ్ స్టేషన్స్ కావాలని కోరారని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో కొత్త సబ్ స్టేషన్స్ మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే కనిగిరి నియోజక వర్గ పరిధిలో పాడైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇటీవల కనిగిరి నియోజక వర్గంలో విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించడం బాధాకరమని, ఈ విషయాన్ని వెంటనే శాసన సభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలకు సంబంధించి పెండింగ్ లో వున్న కేసులను క్లియర్ చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఇటీవల విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించిన సందర్భంగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందచేసారు. అనంతరం 6 మంది షిఫ్ట్ ఆపరేటర్లకు మంత్రి నియామక పత్రాలను అందచేసారు.

## పల్లెపాడు దగ్గర ఉల్లి గడ్డల లారీబోల్తా

**కోసిగి. సెప్టెంబర్24 (నవభూమి )**కోసిగి మండలం చింతకుంట గ్రామం నుండి చెన్నయ్ కు బయలు దేరిన ఉల్లిగడ్డల లారీ పల్లెపాడు సమీపంలో అదుపు తప్పి బోల్తాపడింది. అయితే లారీ పైన ముగ్గురు రైతులు ఉన్నపటికీ ఏవరికి ఎటువంటి గాయాలు కాక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఉల్లిగడ్డల లోడుతో చింతకుంట నుండి చెన్నయ్ వెళ్ళవలసిన లారీ 4 కిలోమీటర్లు కూడా వెళ్లక ముందే బోల్తా పడడం చర్చనీయాంశంగా మారింది .లారీ బోల్తా పడిన వెంటనే డ్రైవర్ అక్కడినుండి ఉడాయించినట్లు తెలిసింది.కాగా లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# కూటమి ప్రభుత్వం 100 రోజులు అద్భుతం: టిడిపి సీనియర్ నేత సుధీర్





**కాట్రేనికోన(నవభూమి)**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ పరిధి జైభీమ్ నగర్ 6వ వార్డులో కాట్రేనికోన మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్ గారు ఆధ్వర్యంలో జరిగింది.. ఈ కార్యక్రమంలోఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత అమలుచేసిన సంక్షేమ పధకాలు, త్వరలో అమలు చేయబోతున్న కార్యక్రమాలు ఈ ప్రభుత్వం సాధించిన పురోభివృద్ధి గూర్చి సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు కరపత్రలు పంచి వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ మంచి రోజులు

## కొండపల్లి మున్సిపాలిటీకీ స్పెషల్ గ్రేడ్ కమిషన్

## బినూతన కమిషనర్‌గా పి శ్రీనివాసరావు

**కొండపల్లి, సెప్టెంబర్ 23(నవభూమి):** కొండపల్లి మున్సిపాలిటీ మంచి రోజులు రానున్నాయి. ఇప్పటివరకు కమిషన్ హోదా మాత్రమే కలిగి ఉండి సరైన కమిషనర్ ను నియమించక పోవడం తో మున్సిపాలిటీ తప్పటడుగులు వేస్తూ వచ్చింది. ఇప్పటికి నేరుగా కమిషనర్ హోదా కలిగిన స్పెషల్ గ్రేట్ కమిషన్ కొండపల్లి మున్సిపాలిటీ రానున్నారు. అందుకు సంబంధించిన జీవో ఆదివారం వెలువడింది.ప్రస్తుతం ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో అసిస్టెంట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న పీ శ్రీనివాసరావు బదిలీపై కొండపల్లి మున్సిపాలిటీ కి రానున్నారు. ప్రస్తుతం మున్సిపాలిటీ క్యాడర్ రేషియో లేనందువల్ల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో సెక్రెటరీగా నియామకం అయ్యి, కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా పూర్తి బాధ్యతలు చేపట్టనున్నారు. త్వరలో క్యాడర్ రాగానే పూర్తిస్థాయిలో కొండపల్లి మున్సిపాలిటీకి బదిలీ అవుతారు.కొండపల్లి మున్సిపాలిటీకి సరైన కమిషనర్ లేక, ఏదో నామికే వాస్తే పనులు సాగుతూ ఉండేవి. ఇప్పుడు సరైన కమిషనర్ వస్తుండడంతో మున్సిపాలిటీ పాలన గాడిలో పడే అవకాశం ఉంది.




# జాతీయ రహదారి వద్ద రోడ్డు ప్రమాదం.. డ్రైవర్లకు స్వల్ప గాయాలు




**గుడ్‌పాడు, సెప్టెంబర్ 23 ( నవభూమి)** కొరిసపాడు మండలంలోని గుడిపాడు జాతీయ రహదారి వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బెల్లం లోడుతో కర్ణాటక నుండి కోల్ కత్తా వెళుతున్న లారీ గుడిపాడు జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి మధ్యలో ఉన్న సిమెంటు దిమ్మెలను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న హైవే పోలీసులు వెంకటరామయ్య, రాజా లు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# శ్రీవారి లడ్డు వ్యవహారంలో నిందితులను అరెస్ట్ చేయాలి



**అమలాపురం టౌన్ (నవభూమి)** అమలాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు తిరుమల శ్రీవారి లడ్డూ అపవిత్రత కి ప్రాయశ్చితంగా జనసేన శ్రేణులు, శ్రీవారి భక్షులు సమక్షంలో అమలాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం నందు ఆలయ అర్చకులు పండు మరియు ఇతర ఆచార్యులు ప్రాయశ్చిత పూజా నిర్వహించారు. అనంతరం శ్రీవారి భక్తులతో కలసి జాతీయ రహదారి పై దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ నాయకులు నల్లా శ్రీధర్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఇసుకపట్ల రఘుబాబు, ఏడిద శ్రీను, లింగొలు పండు ఆకుల సూర్య నారాయణమూర్తి, శ్రీ పోలిశెట్టి బాబులు, ఇతర నాయకులు, వీర మహిళలు, జనసైనికులు మరియు శ్రీవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయి అరెస్టు: సీఐ కృష్ణయ్య

**అద్దంకి, సెప్టెంబర్ 23 ( నవభూమి)** అద్దంకి పట్టణ, పరిసర ప్రాంతాలలో రాత్రి వేళల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయిని అరెస్టు చేసినట్లు సీఐ కృష్ణయ్య సోమవారం తెలియజేశారు. ఇతనిని కొంగపాడు డొంక వద్ద ఎస్సై ఖాదర్ బాషా సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ముద్దాయి సంతనూతలపాడు మండలం పెర్నమిట్ట గ్రామానికి చెందిన తన్నీరు మధుబాబుగా సీఐ కృష్ణయ్య తెలిపారు. ఇతని వద్ద నుంచి 3,41,500 రూపాయలు విలువ గల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయి చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముద్దాయిపై మార్టూరు, పంగులూరు, మద్దిపాడు, సంతమాగులూరు, ఒంగోలు, కనిగిరి, ఇంకొల్లు, బల్లికురవ, చీమకుర్తి పోలీస్ స్టేషన్లలో దొంగతనాల కేసులు నమోదు అయినట్లు సీఐ కృష్ణయ్య తెలియజేశారు



# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు







**మాడుగుల సెప్టెంబర్ 24 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగులలో ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్వచ్ఛతాహి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యులు రోగులను పరీక్షించారు.ఈ సందర్భంగా వివిధ రకాల వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మురుగునీరు తొలగించండి మున్సిపల్ చైర్మన్- శ్రీ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట** పట్టణంలోని స్థానిక తొర్రగొంటపాలెం అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ దగ్గర అకాల వర్షాల వలన గుంట గా ఉన్న ప్రాంతం మొత్తం మురుగునీరు నిండిపోయి అది ఎటు వెళ్లక రోడ్డు కూడా కోతకు గురైందని అక్కడ ప్రజల ద్వారా తెలియడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించి, తదుపరి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు శ్రీరాం చినబాబు ,సీనియర్ నాయకులు మైనేని రాధ,కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, నకిరీకంటి వెంకట్, సంగెపు బుజ్జి, మున్సిపల్ డి ఇ శివ కోటేశ్వర రావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో “ ఇది మంచి ప్రభుత్వం”



**విజయవా్డ, సెప్టెంబర్ 23(నవభూమి):** విజయవాడ పార్లమెంటు పరిధిలో పశ్చిమ నియోజకవర్గం 56 డివిజన్లోని ఓల్డ్ ఆర్ ఆర్ పేటలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా “ ఇది మంచి ప్రభుత్వం” ఇంటింటి ప్రచారంలో భాగంగా జెసిబి వాహనానికి స్టిక్కర్ అంటిస్తున్న రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ ( అన్న). తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సామాజిక పెన్షన్లు 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6-15 వేలకు కు పెంచడం,ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచడం, రోజువారీ కూలీలకు ఉపాది కల్పించడం, నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అమ్మకం,అన్న కాంటీన్లు ద్వారా 15రూపాయలకే మూడు పూటలా మంచి భోజనాన్ని పేదలకు అందించడం, ఆడపిల్లల రక్షణే ద్యేయంగా శాంతి భద్రతలు అదుపులో ఉండడం, గంజాయి పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో గట్టి చర్యలు లాంటి హామీలను నెరవేర్చిన అంశాలను స్దానిక ప్రజలకు వివరిస్తూ మిగిలిన హామీలను కూడా త్వరలో కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు.

## వరద ముంపులో ఎంపీడిఓ సేవలు అభినందనీయం

### ఇబ్రహీంపట్నం ఎంపీడిఓ రామకృష్ణ నాయక్‌కు బిజెపి నేతల సత్కారం

**ఇబ్రహీం పట్నం, సెప్టెంబర్ 23(నవభూమి):** ఇటీవల సంభవించిన వరద విపత్తుకు ఇబ్రహీంపట్నం మండలం లోని పలు గ్రామాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వరద సమయంలో ప్రజలకు ఇబ్రహీంపట్నం ఎంపీడిఓ రామకృష్ణ నాయక్ అండగా నిలిచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. అవసరమైనచోట్ల సహాయ చర్యలు నిర్వహించారు. వారియర్ గా అందరి మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు ఆయన్ని ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు పయ్యావుల రాము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు బీజేపీ నేతలు. శాలువా కప్పి సత్కరించారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని బహుకరించారు.ఇదే విధంగా సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కేతనకొండ వార్డు సభ్యురాలు పయ్యావుల జయలక్ష్మి,బీజేపీ నేతలు కృష్ణ మోహన్,పాటి జయలక్ష్మి, నడకుడిటి కృష్ణరాజు ఇతర నేతలు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులను కాలరాస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్




**ఇబ్రహింపట్నం,సెప్టెంబర్ 23(నవభూమి):** కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమం పిలుపులో భాగంగా కొండపల్లి ఐడిఏ హెచ్ పి గ్యాస్ ప్లాంట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక హక్కులు కాల రాస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, యాజమాన్యాలకు అనుకూలంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు ముఖ్యమంత్రి100 రోజులు పాలన విజయవంతం



**అమలాపురం రూరల్ (నవభూమి)** అమలాపురం నియోజకవర్గం. అమలాపురం మండలం. సాకుర్రు గ్రామం లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలోరాష్ట్ర ఎస్సీ సెల్ పాలమూరుధర్మ పాల్ పాల్గొని ప్రతి ఇంటి కుటుంబ సభ్యులుకు ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఏమిచేసింది వివరంగా తెలియజేసి గ్రామంలో వసతులు గురించి, తాగునీరు, విద్యుత్ సమస్యలపై ఎటువంటి ఆటంకం లేదని మంచి ప్రభుత్వం వచ్చిందని మహిళ కోసం దీపావళి కి ఫ్రీ గ్యాస్ బండలు పంపిణి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాలమూరి వెంకటేశ్వరరావు, చల్లంగి సాయిబాబా, ముత్తబత్తుల వెంకటరమణ, బండారి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సత్తిబాబు ఆకుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## వెలుగు ఏపిఎం అనురాధ బదిలీ



**కొరిసపాడు, సెప్టెంబర్ 23 (నవభూమి )** కొరిశపాడు మండలంలో వెలుగు కార్యాలయం నందు ఏపీఎం గా పనిచేస్తున్న అనురాధను ఇంకొల్లుకు బదిలీ చేస్తూ సోమవారం విజయవాడ సెర్ఫ్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆమె స్థానంలో పొదిలిలో పనిచేస్తున్న మాణిక్యాలరావును కేటాయించారు. వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈమె మండలంలో పనిచేసిన కాలంలో డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు. అంతేకాకుండా పార్టీలకు అతీతంగా పనిచేసి విధి నిర్వహణలో నిబద్ధతను చాటి డ్వాక్రా మహిళల మన్నలను పొందారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం... ఐ టిడిపి అధ్యక్షులు కరిముల్లా







**మణికేశ్వరం, సెప్టెంబర్ 23 ( నవ భూమి )** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు సంబంధించి ప్రజలకు తెలియజేయడానికి “ఇది మంచి ప్రభుత్వం” కరపత్రాలు పంపిణీ కార్యక్రమం సోమవారం అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి,స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి,ఈసువలి,లగ్గిశెట్టి అంజయ్య,మౌలాలి,మందా మాథ్యూస్,కరిముల్లా, దావీదు,కాలేషా, అజ్మతుల్లా,మందా రవి, రాంబాబు ,మందా రూబేను సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మ కమలం పువ్వుకు హారతి పట్టిన మహిళలు



**మాడుగుల సెప్టెంబర్ 24 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం పువ్వు ఒక్క సారిగా ప్రత్యక్షం అయ్యింది.మాడుగుల గ్రామం లోని కొబ్బరితోట వీడి సమీపంలో తాడి బంగారయ్య ఇంట్లో ఈ బ్రహ్మ కమలం పూయడం జరిగింది.ఈ బ్రహ్మ కమలం చూసిన మహిళలు పూజలు నిర్వహించి హారతులు పట్టడం జరిగింది.ఈ సందర్భంగా బంగారయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలు క్రితం ఈ మొక్కను తమ బంధువుల ఇంటి దగ్గర నుంచి పెరట్లో నాటినట్లు ఆయన తెలిపారు.అయితే పూచిన ఈ బ్రహ్మ కమలం పువ్వు నీ సాక్షాత్తు బ్రహ్మ దేవుని రూపంగా కొలుస్తారని తెలిపారు.ఈ బ్రహ్మ కమలం పువ్వు ని వీధిలో ప్రజలు చూసి తరిస్తున్నారు.

